# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 195 శుక్రవారం 19 జనవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## అయోధ్య ఇంజినీరింగ్ అద్భుతం..

### వెయ్యేళ్లు నిలిచేలా ఆలయ నిర్మాణం



- ఎలాంటి భూకంపం, వరదలు వచ్చినా వెయ్యేళ్లపాటు తట్టుకునేలా ఆలయ డిజైన్
- గుడి నిర్మాణ ప్రక్రియలో అధునాతన టెక్నాలజీని
- ఆలయంలో సంప్రదాయ నాగరా శైలి వాస్తు శిల్పం నుంచి ప్రేరణ పొంది రూపొందించిన 360 స్తంభాలు
- ఎక్కడా ఇనుము, ఉక్కు, సిమెంట్ మిశ్రమాలను వాడలేదు.




### కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత

- ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుంది
- బాంబు పేల్చిన సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్
- ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో జాబ్ ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే సంకేతాలు

## ఆన్‌లైన్‌లోకి ఎక్కించేశారు!

- పూర్తయిన 'అభయ హస్తం' అర్జీల కంప్యూటరీకరణ
- జీహెచ్ఎంసీ పరిధిలో 19.06 లక్షల దరఖాస్తులు
- ఫిబ్రవరి నుంచి మహిళలకు 2,500
- అధికారంలోకి వచ్చిన రెండో రోజే ఆరు గ్యారెంటిలో రెండు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు
- ఎంపీ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే అమలు చేసే యోచనలో రేవంత్ సర్కార్



వాస్తవ నేస్తం, హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీ 'అభయహస్తం' కింద ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులను జీహెచ్ఎంసీ కంప్యూటరీకరించింది. ఈ నెల 17వ తేదీలోగా ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అధికారులు మంగళవారం రాత్రి వరకే ఈ పని పూర్తి చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 635 కేంద్రాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం దరఖాస్తుల్లో పాతబస్తీ నుంచే అత్యధికంగా అందగా, అక్కడి ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట సర్కిళ్ల నుంచి అత్యధిక కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. రామచంద్రాపురం%-- %పటాన్‌చెరు సర్కిల్ చిన్న సర్కిల్ కావడంతో అక్కడి నుంచి కూడా తక్కువ దరఖాస్తులందాయి. ప్రజాపాలన కింద -మిగతా3లో

## త్వరలో ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు



- ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు
- సీఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారు
- ప్రధాని మోదీ- అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారు
- మొన్న రేవంత్ కూడా అదానీ-మోదీ ఒకటేనని విమర్శించారు
- ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని
- కాంగ్రెస్ అవకాశవాదం, దిగజారుడు రాజకీయాలు చేస్తోంది
- కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని పిలుపు

వాస్తవ నేస్తం, హైదరాబాద్


మహబూబ్నగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ - అదానీ వ్యవహారంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్- బిజెపి కుమక్కురాజకీయాలను ప్రజలకు వివరించాలి. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ స్వయంగా కాంగ్రెస్ బిజెపి కలిసి బీఆర్ఎస్ ను ఓడించాలని, బొంద పెట్టాలని పిలుపునిస్తున్నారు. రాహుల్ గాంధీఏమో మోడీ-అదాని ఒక్కటే అంటున్నారు. మొన్న రేవంత్ రెడ్డి కూడా ప్రధాని అదానీ ఒకటే అంటూ కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశాల్లో ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడారు . 13 లక్షల కోట్ల రూపాయలు దోచిన అదానీడబ్బులు, -మిగతా3లో

## ప్లాన్ ప్రకారం కేసీఆర్‌ను ఓడించేందుకు కుట్రలు

- హరీష్ రావు సంచలన కామెంట్స్
- ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ భారీ మెజార్టీతో గెలిచారు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులే అయినా బెదిరింపులకు పాల్పడుతున్నారు.
- కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారు
- అయినా కూడా కేసీఆర్ విజయం సాధించారు

వాస్తవ నేస్తం, గజ్వేల్

అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలు జరిగాయన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ భారీ మెజార్టీతో గెలిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులే అయినా బెదిరింపులకు పాల్పడుతున్నారు. కేసులు పెడున్నారు అని తీవ్ర విమర్శలు చేశారు. కాగా, హరీష్ రావు గజ్వేల్ కృతజ్ఞత సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు పనిచేశాయి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారు. అయినా కూడా కేసీఆర్ విజయం సాధించారు. మా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు -మిగతా3లో






### భారత్ స్పేస్ స్టేషన్..

- భారత స్పేస్ స్టేషన్ ప్రాథమిక వెర్షన్ 2028లో నింగిలోకి వెళుతుంది
- 2028లో కక్ష్యలోకి పంపి 2035కల్లా దానికి పూర్తిస్థాయి రూపు తీసుకువస్తాం.
- స్పేస్ స్టేషన్ క్రూ కమాండ్ మాడ్యూల్, నివాస మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్, డాకింగ్ పోర్ట్ అనే విభాగాలు కలిగి ఉంటుంది.
- ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏకగ్రీవం!

- నామినేషన్ వేయని ప్రతిపక్షాలు..
- ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం!
- ఇద్దరు అభ్యర్థులు కాంగ్రెస్ నుంచి మాత్రమే నామినేషన్ దాఖలు
- బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం
- ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. రేపు నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది
- ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు



వాస్తవ నేస్తం, హైదరాబాద్:

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రెండు స్థానాల కోసం ఇద్దరు అభ్యర్థులు(కాంగ్రెస్) నుంచి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇక, ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

వివరాల ప్రకారం.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు నేడు ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. దీంతో, వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. మరోవైపు.. రేపు నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది. ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అదే రోజున మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నికపై ప్రకటన వెలువడనుంది.

**నామినేషన్లు వేసిన కాంగ్రెస్ అభ్యర్థులు**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు నేడు ఆఖరి రోజు కాగా, కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. మరోవైపు బీఆర్ఎస్ తరఫున నామినేషన్లు దాఖలు కాకుంటే.. ఓటింగ్‌తో పని లేకుండా వీళ్ల ఎన్నిక ఏకగ్రీవం కానుంది. లేకుంటే ఎమ్మెల్యేలు ఓటేయక తప్పదు. ఎమ్మెల్సీలుగా ఉన్న కడియం శ్రీహరి, -మిగతా3లో

# రూపాయి కంటే తక్కువ విలువైన కరెన్సీలు ఇవే..



సాధారణంగా అంతర్జాతీయ వాణిజ్యంలో ఏ దేశపు కరెన్సీనైనా అమెరికా డాలర్ విలువలో చెల్లిస్తుంటారు. చాలా దేశాల్లోని కరెన్సీ కంటే యూఎస్ డాలరు విలువ కాస్త ఎక్కువగానే ఉంటుంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే మన రూపాయి మారకం విలువ సుమారు రూ.83 వద్ద ఉంది.

అమెరికాతోపాటు మరికొన్ని దేశాల కరెన్సీ కూడా రూపాయి కంటే ఎక్కువే. అందుకే ఆయా దేశాల్లో పర్యటించాలన్నా.. అక్కడే స్థిరపడాలన్నా బోలెడంత డబ్బు ఖర్చవుతుంది. కానీ, కొన్ని దేశాల్లో అక్కడి కరెన్సీ కంటే మన రూపాయి విలువ అధికంగా ఉంది. వాటి గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**వియత్నాం-డాంగ్ :** దక్షిణాసియాలో ఉండే వియత్నాం దేశానికి ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మంచి పేరుంది. ఇక్కడ అందమైన బీచ్‌లు, ఆకట్టుకునే సంస్కృతి, నోరూరించే వంటలు సందర్శకులను కట్టిపడేస్తాయి. కాగా మన ఒక్క రూపాయి ఇక్కడ 295.4 వియత్నాం డాంగ్‌గా ఉంది. అంటే రూ.100 వియత్నాం కరెన్సీలో 29,540 డాంగ్‌లతో సమానం.

**లావోస్-లావోటియన్ కిప్ :** థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ దేశాలకు పొరుగున ఉండే లావోస్‌లో చాలావరకు అంతర్జాతీయ సదస్సులు జరుగుతుంటాయి. ఈ దేశంలో ఉన్న అత్యంత అందమైన గ్రామాలు, జలపాతాలను చూడటానికి సందర్శకులు వస్తుంటారు. లావోస్ కరెన్సీ లావోటియన్ కిప్. మన ఒక్క రూపాయి.. 248.16లావోటియన్ కిప్‌తో సమానం. అంటే భారతీయ కరెన్సీ రూ.100కి లావోస్ కరెన్సీలో విలువ 24,816.34.

**ఇండోనేషియా-రుపియా :** ఇండోనేషియా కూడా ఆసియా ఖండంలో భాగమే. అగ్ని పర్వతాలు ఎక్కువగా ఉన్న దేశాల్లో ఇదొకటి. పురాతన హిందూ, బౌద్ధ దేవాలయాలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ దేశపు కరెన్సీ ఇండోనేషియన్ రుపియా. మన ఒక్క రూపాయి విలువ ఇక్కడ 187.95 రూపియాలు. అంటే మన దగ్గర రూ.100 ఉంటే, ఇండోనేషియాలో 18,795 రుపియాలతో సమానం.

**ఉజ్బెకిస్థాన్-సోమ్ :** మధ్య ఆసియాలో.. ఇస్లామిక్ దేశాల సరసన ఉన్న ఉజ్బెకిస్థాన్‌లో ఆధునిక భవనాలతోపాటు 17వ శతాబ్దం నాటి నిర్మాణాలు, సాంస్కృతిక అవశేషాలు కనిపిస్తుంటాయి. ఎటు చూసినా ఇస్లామిక్ శైలి కట్టడాలు, మసీదులు దర్శనమిస్తాయి. ఈ దేశపు కరెన్సీ ఉజ్బెకిస్థానీ సోమ్. మన రూపాయి విలువ అక్కడ 148.23సోమ్స్‌గా ఉంది. అంటే రూ.100 ఉంటే, ఉజ్బెకిస్థాన్‌లో 14,823 సోమ్స్ ఉన్నట్లే.

**కాంబోడియా-కాంబోడియన్ రియల్స్ :** చారిత్రక కట్టడాలను కాపాడుకుంటూ వస్తోన్న ఆసియా దేశం కాంబోడియా. అక్కడి చారిత్రక నిర్మాణాలు, మ్యూజియాలను చూసేందుకు ఏటా లక్షల మంది సందర్శకులు వెళ్తుంటారు. ఆ దేశ కరెన్సీ కాంబోడియన్ రియల్స్ కాగా.. మన రూపాయితో పోలిస్తే ఆ దేశ కరెన్సీ మారకం విలువ 49.03గా ఉంది. అంటే భారత కరెన్సీ రూ.100 ఉంటే, కాంబోడియా కరెన్సీలో 4903.70 రియల్స్‌తో సమానం.

**కొలంబియా-పెసో :** దక్షిణ అమెరికాలోని కొలంబియా దేశం.. కరేబియన్, పసిఫిక్ సముద్రాల తీరంలో ఉంటుంది. పర్యాటకంగా ఈ దేశం అంతగా అనువైనది కాదనే చెప్పాలి. ఎందుకంటే ఈ దేశంలో నేరాలు ఎక్కువగా జరుగుతుంటాయట. ముఖ్యంగా మనుషుల్ని అపహరిస్తుంటారు. అందుకే ఈ దేశంలో పర్యటించేవారిని సంబంధిత అధికారులు హెచ్చరిస్తుంటారు. కాగా.. ఈ దేశ కరెన్సీని కొలంబియన్ పెసోగా పిలుస్తారు. ఒక రూపాయి విలువ అక్కడ 47.60 పెసోలుగా ఉంది. అంటే రూ.100 ఉంటే, అది 4760.15 పెసోలతో సమానం.

**దక్షిణ కొరియా-కొరియన్ వాన్ :** తూర్పు ఆసియా దేశాల్లో ఒకటైన దక్షిణ కొరియా అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తూ ప్రపంచంతో పోటీ పడుతోంది. ఈ దేశంలో సినిమాలు, కె-పాప్ సంగీతం, ఫ్యాషన్, టెక్నాలజీ రంగం, కాస్మోటిక్ సర్జరీలు చాలా పాపులర్. ఈ దేశపు కరెన్సీ సౌత్ కొరియన్ వాన్. ఇక్కడి ఒక్క సౌత్ కొరియన్ వాన్‌తో రూపాయి మారకం విలువ చూస్తే.. ఒక రూపాయి 16.11వాన్‌లతో సమానం. అంటే రూ.100 ఉంటే దక్షిణ కొరియా కరెన్సీలో 1610.82 వాన్ ఉన్నట్లు.

# కోచింగ్ సెంటర్లో కుప్పకూలిన యువకుడు.. కాసేపటికే మృతి



**భోపాల్:** ప్రమాదం ఎప్పుడు, ఎటు నుంచి వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. అప్పటి వరకు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఉన్నట్టుండి ప్రాణాలు విడుస్తున్న సందర్భాలు ఇటీవల అధికంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సడెన్ హార్ట్ ఎటాక్ ఘటనలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా వస్తున్న ఈ గుండెపోటు మరణాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. తాజాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. 18 ఏళ్ల ఓ యువకుడు గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచారు. 18 ఏళ్ల ఓ విద్యార్థి కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతూ ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి విద్యార్థులు అసుపత్రికి తరలించగా.. గుండెపోటుతో యువకుడు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. బుధవారం సాయంత్రం ఈ విషాద ఘటన జరిగింది. క్లాస్ రూమ్‌లోని సీసీటీవీ ఫుటేజీలో ఈ దృశ్యాలన్నీ రికార్డయ్యాయి. ఇండోర్‌లోని భన్వర్కువాన్ ప్రాంతానికి చెందిన మాధవ్, మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీపీఎస్‌సీ) ప్రవేశ పరీక్ష కోసం సన్నద్ధమవుతున్నాడు. రోజులాగే బుధవారం కోచింగ్ సెంటర్‌కు వెళ్లాడు. తరగతి గదిలో కూర్చొని క్లాస్‌లు వింటున్న సమయంలో అతనికి ఒక్కసారిగా ఛాతీలో నొప్పి కలగడంతో టేబుల్‌పై ఒరిగాడు. గమనించిన పక్కనే కూర్చున్న యువకుడు మాధవ్ వీపు మీద రుద్దడం ప్రారంభించాడు. అతనికి ఇంకా నొప్పిగా ఉండటంతో వెంటనే ఈ విషయాన్ని ట్రైనర్‌కు తెలియజేశాడు. ఆలోపే మాధవ్ పూర్తిగా కుప్పకూలి తన డెస్క్ నుంచి జారీ కింద పడిపోయాడు. అప్రమత్తమైన మిగతా విద్యార్థులు మాధవ్‌కు సాయం చేసేందుకు వచ్చారు. అతడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో తరలించారు. అయితే కొంత సేపటికే యువకుడు మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు.

# 22న మరో రామాలయంలోనూ ప్రాణప్రతిష్ఠ



**న్యూఢిల్లీ:** ఈ నెల 22న అయోధ్యలోని రామాలయంలో బాలరాముని ?ప్రాణప్రతిష్ఠ జరగనుంది. అయితే అదేసమయంలో మధ్యప్రదేశ్‌లోని సౌసర్ నగర్‌లో గల 200 ఏళ్ల పురాతన రామాలయంలోనూ శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆలయ కమిటీ జనవరి 16 నుంచి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను ప్రారంభించింది.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యలో భారీ ఆలయాన్ని నిర్మించి, అందులో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారని, అదే సమయంలో తాము కూడా ఈ ఆలయంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠాపనకు నిర్ణయం తీసుకున్నప్పుడు, తాము కూడా అదే రోజున ఈ ఆలయంలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించామన్నారు. కమిటీ మేనేజర్ నరేష్ బగానీ మాట్లాడుతూ దాదాపు 200 ఏళ్ల క్రితం రాజస్థాన్ నుంచి తమ కుటుంబసభ్యులు శ్రీరామ మందిరాన్ని నిర్మించినప్పుడు ఇక్కడికి వచ్చారని చెప్పారు.

ఆలయాన్ని పునరుద్ధరించాలని తమ కుటుంబీకులు నిర్ణయించారని, గత రెండేళ్లుగా ఆలయ నిర్మాణ పనులు కొనసాగాయన్నారు. ఎట్టకేలకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, 22 నుంచి ఆలయం భక్తులకు అందుబాటులోకి రానున్నదని అన్నారు.

అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ.. కేంద్రం కీలక ప్రకటన ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 22న హాఫ్ హాలీడే ప్రకటిస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కార్యాలయాలన్నింటికి ఈ హాఫ్ హాలీడే వర్తించనున్నట్లు తెలిపారు.

అయోధ్యలోని రామాలయంలో జరిగే రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూర్తయ్యేంత వరకు ఒకపూట సెలవు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. ఈ మేరకు కేంద్రం నోటిఫికేషన్ కూడా విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అయోధ్య నగరమంతా రామమయంగా మారిపోయింది. ప్రతిచోటా 'జై శ్రీరామ్' నినాదాలు వినిపిస్తున్నాయి. శ్రీరామ్‌లల్లాకు జరిగే పట్టాభిషేకం కోసం అయోధ్యవాసులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రామాలయం పోస్టల్ స్టాంపు విడుదల



రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముందుగా నేడు (గురువారం) శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. దీనితో పాటు రాముని చిత్రంతో కూడిన స్టాంపుల పుస్తకాన్ని కూడా ప్రధాని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. ఈ 48 పేజీల పుస్తకంలో 20 దేశాల స్టాంపులు ఉన్నాయి. రామాలయ పోస్టల్ స్టాంపు విడుదల అనంతరం ప్రధాని మోదీ ఓ వీడియో సందేశాన్ని కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ మొత్తం 6 తపాలా స్టాంపులను విడుదల చేశారు. వీటిలో రామాలయం, గణేశుడు, హనుమంతుడు, జటాయువు, శబరి మొదలైనవి ఉన్నాయి. ఈ 48 పేజీల పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు సహా 20కి మించిన దేశాలు విడుదల చేసిన పోస్టల్ స్టాంపులు ఉన్నాయి.

## కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత



**న్యూ ఢిల్లీ :** గత ఏడాది టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఆఫ్స్ కు తెగబడగా, కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతోంది. గూగుల్ ఇప్పటికే లేఆఫ్స్ ప్రకటించగా ఈ ఏడాదిలోనూ కొలువుల కోత ఉంటుందని ఏకంగా సెర్చింజన్ దిగ్గజం సీఈవో సుందర్ పిచాయ్ బాంబు పేల్చారు. ఉద్యోగులకు పంపిన ఇంటర్నల్ మెమోలో జాబ్ ఈ ఏడాది జాబ్ కట్స్ ఉంటాయనే సంకేతాలు పంపారు. మరోవైపు కంపెనీలు పనిభారాలను తగ్గించుకునేందుకు ఏఐ సాఫ్ట్‌వేర్, ఆటోమేషన్ వైపు మళ్లుతున్న క్రమంలో కొలువుల కోతపై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఏడాది ఉద్యోగుల కుదింపు తరహాలో ఈసారి తొలగింపులు ఉండవని, ప్రతి టీమ్‌లోనూ లేఆఫ్స్ ప్రభావం ఉండదని ఉద్యోగులకు పంపిన మెమోలో పిచాయ్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్ధేశించుకున్నామని, అందుకు అనుగుణంగా ఆయా రంగాల్లో పెట్టుబడులు పెడతామని పేర్కొనారు. కాగా వాయిస్ అసిస్టెంట్ యూనిట్స్, పిక్సెల్, నెస్ట్, ఫిట్‌బిట్, యాడ్ సేల్స్ టీంకు సంబంధించిన హార్డ్‌వేర్ టీంకు చెందిన పలువురు ఉద్యోగులను తొలగించనున్నట్టు గతవారం గూగుల్ ప్రకటించిన విషయం తెలిసిందే. అగ్‌మెంటెడ్ రియాలిటీ విభాగంలోనూ ఉద్యోగులపై వేటు వేయనున్నట్టు టెక్ దిగ్గజం వెల్లడించింది.

## అయోధ్య ఇంజినీరింగ్ అద్భుతం..



అయోధ్య: అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమ తేది సమీపిస్తున్న కొద్దీ.. ఆలయ నిర్మాణ విశేషాలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ప్రజలు. ఎలాంటి భూకంపం, వరదలు వచ్చినా వెయ్యేళ్లపాటు తట్టుకునేలా ఆలయ డిజైన్ జరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. వారు అయోధ్యను ఒక ఇంజినీరింగ్ అద్భుతమని అభివర్ణిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మిక స్థలంగానే కాకుండా గుడి నిర్మాణంలో ఎంతో సైన్స్ దాగి ఉందని అంటున్నారు. ఆ విశేషాలేంటంటే... రామమందిరాన్ని టాటా, ఎల్ అండ్ టీ కంపెనీలు నిర్మించాయి. గుడి నిర్మాణ ప్రక్రియలో అధునాతన టెక్నాలజీని వినియోగించాయి. సంప్రదాయ నాగరా శైలి వాస్తు శిల్పం నుంచి ప్రేరణ పొంది రూపొందించిన 360 స్తంభాలు ఆలయంలో ఉన్నాయి. వాటిని పూర్తిగా రాయితో మలిచారు. ఎక్కడా ఇనుము, ఉక్కు, సిమెంట్ మిశ్రమాలను వాడలేదు. వీటితోపోల్చితే రాయికి జీవితకాలం ఎక్కువ, భూకంపాలు వచ్చిన తట్టుకోగలిగే సామర్థ్యం రాయికి ఉంటుందని అధికారులు తెలిపారు. తొలుత భారీ గొయ్యి తీసి.. దాన్ని 56 పొరల కాంపాక్ట్ కాంక్రీట్‌తో గట్టిపరిచారు. దీంతో పునాది మరింత పటిష్టంగా మారింది. పునాదులు వేసే దగ్గరి నుంచి పిల్లర్లు నిలబెట్టే వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. బయటి ఉష్ణోగ్రతల ప్రభావం పునాదుల్లో ఫిల్ చేసే కాంక్రీట్ మిశ్రమంపై పడకుండా రాత్రిపూట మాత్రమే పనులు చేసేవారు. ఆలయ నిర్మాణానికి 150 మంది ఇంజినీర్లు, వేల సంఖ్యలో కార్మికులు రేయింబవళ్లు కష్టపడ్డారు. 6.5 తీవ్రతతో భూకంపాలు వచ్చినా తట్టుకునే సామర్థ్యం ఆలయానికి ఉంది. నేపాల్ నుంచి అయోధ్య వరకు భూకంప తీవ్రతను కొలిచే నిపుణుల బృందం రిపోర్టునిచ్చింది. ఇంజినీర్లు కొన్ని దశాబ్దాలుగా ఆలయ పరిసరాల్లో నమోదవుతున్న వర్షపాతం రికార్డులను పరిశీలించి భవిష్యత్తులో వరదలు వచ్చినా రామమందిరంపై ప్రభావం పడకుండా డిజైన్ చేశారు.

## భారత్ స్పేస్ స్టేషన్..



**చండీగఢ్:** భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటుపై ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక విషయం వెల్లడించారు. భారత స్పేస్ స్టేషన్ ప్రాథమిక వెర్షన్ 2028లో నింగిలోకి వెళుతుందని తెలిపారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం సందర్భంగా సోమనాథ్ మాట్లాడారు. 'భారత్ స్పేస్ స్టేషన్‌కు సంబంధించి వచ్చే ఏడాదికల్లా తొలి రౌండ్ పరీక్షలు నిర్వహిస్తాం. స్పేస్ స్టేషన్ బేసిక్ మోడల్‌ను 2028లో కక్ష్యలోకి పంపి 2035కల్లా దానికి పూర్తిస్థాయి రూపు తీసుకువస్తాం. స్పేస్ స్టేషన్ క్రూ కమాండ్ మాడ్యూల్, నివాస మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్, డాకింగ్ పోర్ట్ అనే విభాగాలు కలిగి ఉంటుంది. ఈ మొత్తం స్టేషన్ 25 టన్నుల బరువు ఉంటుంది. అవసరమైతే తర్వాత దీనిని విస్తరిస్తాం. స్పేస్ స్టేషన్ ద్వారా మైక్రో గ్రావిటీ పరిశోధనలు చేస్తాం' అని సోమనాథ్ తెలిపారు. కాగా, ఇప్పటివరకు నింగిలో అంతర్జాతీయ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్) మాత్రమే ఉంది. దీనిని అమెరికా, కెనడా, జపాన్, యూరప్ సంయుక్తంగా నిర్మించాయి. 1984నుంచి 1993 మధ్య ఐఎస్ఎస్‌ను డిజైన్ చేశారు.

## పరిమితిని పెంచాలంటున్న పన్నుదారులు..

కేంద్ర బడ్జెట్ 2024 పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించేలా చూడాలని పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్న యూనియన్ బడ్జెట్‌లో సెక్షన్ 80%జ% కింద మినహాయింపుల పరిమితిని పెంచాలని అంటున్నారు. ఈ మినహాయింపులను చివరిసారిగా 2014-2015 బడ్జెట్‌లో రూ.1 లక్ష నుంచి రూ.1.5 లక్షలకు సవరించారు. 2015 నుంచి ఇప్పటి వరకు అందులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఈసారైనా మినహాయింపు స్లాబ్‌ను పెంచుతారేమోనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ 80%జ% అనేది ఆదాయపు పన్ను చట్టంలో కీలకమైంది. సాధారణంగా ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వేతనజీవులు స్వల్ప, దీర్ఘకాల పెట్టుబడులు, ఖర్చుల కోసం పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేయడానికి దీన్ని వినియోగిస్తారు.

సెక్షన్ 80%జ% కింద క్లెయిమ్ అవుతున్న కొన్ని పెట్టుబడులు:

- పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)
- ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్)
- యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్(యులిప్)
- ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్(ఈఎల్ఎస్ఎస్)
- జీవిత బీమా ప్రీమియంలు
- సుకన్య సమృద్ధి యోజన
- నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్




**పరిమితిని ఎందుకు పెంచాలంటే..**

సెక్షన్ 80%జ% కింద మినహాయింపుల కోసం రూ.1.5లక్షల పరిమితి తొమ్మిదేళ్లుగా అలాగే ఉంది. దీన్ని చివరిగా 2014-15లో సవరించారు. అప్పటినుంచి ఉంటున్న ద్రవ్యోల్బణాన్ని పరిగణించి సవరణలు చేయాలని పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. ఈ పరిమితిలో ఎక్కువ భాగం ప్రావిడెంట్ ఫండ్‌కే కేటాయించబడుతుందని కొందరు తెలుపుతున్నారు.

# ప్లాన్ ప్రకారం కేసీఆర్‌ను ఓడించేందుకు కుట్రలు జరిగాయి

-మొదటి పేజి తరువాయి

వంచి నమస్కారం చేస్తున్నాను. ఇది మీ విజయం. మీ అందరి కష్టం. మీకు కృతజ్ఞతలు చెప్పేందుకు ఈ ప్రత్యేక సమావేశం.

**కుట్రలు భగ్నం..**

గజ్వేల్‌లో కేసీఆర్‌పై 154 నామినేషన్లు వేశారు. అనేక కుట్రలు. విత్ డ్రా తర్వాత 47 మిగిలాయి. నాలుగు మిషన్ల ఏర్పాటు వల్ల కొందరు కన్ఫ్యూజ్ అయ్యారు. 18,750 ఓట్లు చితికిపోయాయి. మరో 2200 ఓట్లు కారును పోలిన రోడ్డు రోలర్ గుర్తుకు పడ్డాయి. ఇన్ని కుట్రలు జరిగినా కేసీఆర్ 45 వేల మెజారిటీతో గెలిపించారు. మూడోసారి గెలుపు అందించారు. గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు. గజ్వేల్ అభివృద్ధి ఎంతో జరిగింది. మొన్న జరిగిన అసెంబ్లీలో గజ్వేల్‌పై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కింది. గత చరిత్రను బీఆర్ఎస్ తిరగరాసింది.

ఒక్కనాడు కూడా కాంగ్రెస్ నాయకులపై కేసుకు పెట్టలేదు. గజ్వేల్ ఎలా బాగు చేయాలి అని నిరంతరం ఆలోచించారు. కానీ, కాంగ్రెస్ వాళ్ళు వచ్చి నెల రోజులు కూడా కాలేదు. బెదిరింపులకు పాల్పడుతున్నారు. కేసులు పెడుతున్నారు. కేసీఆర్ గజ్వేల్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే, కాంగ్రెస్ వాళ్లు కేసులు, కుట్రలతో ముందుకు తీసుకెళుతున్నారు.

**ప్రగతి భవన్ గురించి భట్టి చెప్పాలి..**

డిసెంబర్ 9న రుణమాఫీ.. నాలుగు వేలకు పింఛన్లు పెంచుతాం.. కరెంట్ బిల్లు కట్టొద్దు.. రైతుబంధు పెంచుతాం అన్నారు. వడ్లకు రూ.500 బోనస్, నిరుద్యోగ భృతి అన్నారు.. ఇప్పుడు చేతులు ఎత్తేస్తున్నారు. ప్రగతి భవన్‌లో 250 బెడ్ రూమ్స్ ఉన్నాయన్నారు. బంగారు బాత్ రూములు ఉన్నాయన్నారు. అక్కడ ఉంటున్న భట్టి గారు వాస్తవాలు చెప్పాలి. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తెస్తే దండుగ అన్నారు. ఉత్తకుమార్ రెడ్డి అక్కడికి వెళ్ళడం వేస్ట్ అన్నారు. మీ ముఖ్యమంత్రి వెళ్ళారు ఏం సమాధానం చెబుతారు. బీజేపీతో కొట్లాడతం అని దోస్తీ చేస్తున్నది ఎవరు? బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌ను బీఆర్ఎస్ ఓడించింది. ఈ దేశం అదానీ, అంబానీ చేతుల్లో ఉందని,



అదానీ అవినీతి వెనుక ప్రధాని ఉన్నాడని, ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నయని రాహుల్ గాంధీ అంటాడు. సాయంత్రం రేవంత్ రెడ్డి, అదానీ కలిసి హగ్ ఇచ్చుకుంటారు. షేక్ హ్యాండ్ చేసుకుంటారు. రాహుల్ కరెక్టా? రేవంత్ కరెక్టా?. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారో తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోంది.

**గజ్వేల్ ప్రజలకు అండగా ఉంటా..**

గజ్వేల్ ప్రజల కోసం నా తలుపులు 24 గంటల పాటు తెరిచే ఉంటాయి. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎప్పుడైనా నా వద్దకు రావచ్చు కంటికి రెప్పలాగా మిమ్మల్ని కాపాడుకుంటాను. ఎక్కడ అన్యాయం జరిగినా ఫోన్ చేయండి, నేనే మీ వద్దకు వస్తాను భుజం కలిపి పోరాటం చేస్తాను. పోలీస్ స్టేషన్లు కొత్త కాదు, ఉద్యమాలు కొత్త కాదు, పోరాటాలు కొత్త కాదు. ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యి మెదక్ జైల్లో నాలుగు రోజుల పాటు ఉన్నాను. ధైర్యంగా ఉండండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది.

**కలిసి పనిచేద్దాం..**

మన కేసీఆర్ కోలుకుంటున్నారు. త్వరలోనే గజ్వేల్ క్యాంప్ ఆఫీస్‌కి వస్తారు. మీ అందరితో త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తారు. వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో మీకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుంది. లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు మనకు అద్భుతమైన విజయమందిస్తారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో మూడు వంతుల ఎంపీ సీట్లు అక్కడ కాంగ్రెస్ ఓడిపోతుందని వార్తలు వస్తున్నాయి. ఎంపీ ఎన్నికల్లో కలిసి పని చేద్దాం. ఏడు ఎమ్మెల్యేలలో ఆరు ఎమ్మెల్యేలు మన పార్టీ వాళ్ళు ఉన్నారు. అద్భుత విజయం సాధిస్తాం. మీకు స్థానిక నాయకులతో పాటు, కేసీఆర్, నేనూ అందుబాటులో ఉంటాము. ఎలాంటి ఆందోళన అవసరం లేదు. కలిసి ముందుకు వెళ్దాం అని వ్యాఖ్యలు చేశారు.

# త్వరలో ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు

-మొదటి పేజి తరువాయి

అంతా ప్రధానమంత్రి కి, బిజెపికి పోతాయని రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అడ్డగోలుగా మాట్లాడారు. ఎన్నికల ముందు అతని ఒక దొంగ అని రేవంత్ రెడ్డి అన్నారు. కానీ అదే రేవంత్ రెడ్డి ఈరోజు దావోస్ సాక్షిగా అదానితో అలైబలై చేసుకుంటున్నాడు. ఈ అవకాశవాదం, దిగజారుడు రాజకీయాలను కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. కాంగ్రెస్ ఢిల్లీలో అదానితో కొట్లాడుతూ... ఇక్కడ మాత్రం ఎందుకు అదానితో కలిసి పనిచేస్తుందో స్పష్టం చేయాలి. అధికారంలో లేనప్పుడు అదానీ దేశానికి శత్రువు అన్న కాంగ్రెస్ పార్టీ.. మరి ఇప్పుడు అదే అదానితో ఎందుకు పనిచేస్తుందో చెప్పాలి. బిజెపి ఆదేశాల మేరకే అదానితో ఇక్కడి ప్రభుత్వము, ఇక్కడిముఖ్యమంత్రి కలిసి పని చేస్తున్నారు.అదానిపట్ల మారిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి కారణాలు ఏంటో చెప్పాలి. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు తిరగబడతారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల సంఖ్య సరిగ్గా 420అయ్యాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా సాధిస్తామని చెప్పారు... మొన్న ఉత్తంకుమార్, రెడ్డి రేవంత్ రెడ్డి ఇద్దరు కేంద్ర జలవనరుల మంత్రిని కలిసిన తర్వాత జాతీయ ప్రాజెక్టు ఇవ్వడానికివీలులేదు అని చెప్పారు.పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా మావల్ల కాదు అంటూ కాంగ్రెస్ పార్టీ చేతులు ఎత్తేసింది... ఈ విషయాన్ని మహబూబ్నగర్ ప్రజలు గుర్తుంచుకోవాలి

మహబూబ్నగర్ కి పక్కనే ఉన్న అప్పర్ బద్ర ప్రాజెక్టుకి కర్ణాటకలో జాతీయ హోదా ఇచ్చిన బిజెపిని నిలదీసే ప్రయత్నం ఉత్తంకుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి చేయలేదు. ప్రియాంక గాంధీ 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పింది కాంగ్రెస్ పార్టీ... కానీ అసెంబ్లీ సాక్షిగా ఉపముఖ్యమంత్రి మాత్రం నిరుద్యోగ భృతి ఇవ్వలేదు అని చెబుతున్నారు. ఒకటేసారి రుణమాఫీ చేస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలకు భిన్నంగా ఈరోజువ్యవసాయ శాఖ మంత్రి దశలవారీగా రుణమాఫీ చేస్తామంటున్నారని అన్నారు. గతంలో రోజుకు పది లక్షల మంది చొప్పున వారం రోజుల్లో 70 లక్షల మందికి రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైన తర్వాత కూడా రైతుబంధు రైతు ఖాతాలలోకి వస్తలేదు. ప్రభుత్వంవచ్చిన కొద్ది రోజుల్లోనే... ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల సమాజంలోని అనేక వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఎరువుల కోసం లైన్లో నిలబడే పరిస్థితులు మళ్ళీ వచ్చినయ్. ఎరువులను పోలీస్టేషన్లో పెట్టి పంచేపరిస్థితి మళ్ళీ వచ్చింది. ఇలాంటి విషయాలను రైతులకు తెలియజేయాల్సిన బాధ్యత మన పైన ఉన్నది. ఇదే పరిస్థితి రాష్ట్రంలో కొనసాగితే కేవలం ఆరు నెలల్లోని ప్రభుత్వం పైన ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుంది. నాలుగు కోట్ల మంది ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కంటే బిఆర్ఎస్ కి తక్కువ వచ్చిన ఓట్లు కేవలం సుమారు కేవలం నాలుగు లక్షల కోట్లు మాత్రమే. పార్టీకి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి దాకా పెద్ద ఎత్తున అన్నిస్థాయిలలో ప్రాతినిధ్యం ఉన్నది. గ్రామపంచాయతీ నుంచి పార్లమెంటు దాకా ప్రతి చోట పార్టీకి బలమైన నాయకత్వం, ప్రాతినిధ్యం ఉన్నది. ఇంతటి బలమైన పార్టీ తిరిగి గెలుపు బాట పట్టడం పెద్ద కష్టమేమి కాదు. పార్టీపైన గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన పార్టీ నాయకులు, కార్యకర్తల పైన ఉన్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ప్రజలకు అందించిన మనపైన విస్తృతమైన దుష్ప్రచారం జరిగింది. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది నేరుగా ప్రజలకు అందించాలనేలక్ష్యంతో ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ఆయా కార్యక్రమా లను అమలు చేశాము. సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వెళ్ళేటట్లు చేశాం. దీనివల్ల ప్రభుత్వం, పార్టీ అనే తేడానుప్రజలు తెలుసుకోలేకపో యారు... ప్రజలకు కోసం చేసిన కార్యక్రమాలను కూడా బీఆర్ఎస్ పార్టీ ద్వారా జరిగిందనే విషయం చెప్పలేకపోయామని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్ల కోసం ఏటా 800 కోట్లు ఖర్చుపెడితే... మన ప్రభుత్వం 11700 కోట్లను ప్రతి ఏడాది ఖర్చు పెట్టింది. ఇంత భారీగా పెన్షన్లు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందించినా చెప్పుకోవడంలో కొంతవిఫలమయ్యాం. పార్టీ అన్ని స్థాయిలో కమిటీలను కొత్తగా వేసుకుంటాం... నిరంతరం అన్ని అంశాల పైన పార్టీ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా పార్టీ కార్యకర్తల నుంచిపెద్ద ఎత్తున ఫీడ్ బ్యాక్ వస్తున్నది. కార్యకర్తలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను నేరుగా పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కి చేరవేయడం జరుగుతుంది. పార్టీ కార్యకర్తల అభిప్రాయాల మేరకు కార్యక్రమాల రూపకల్పన జరుగుతది.గెలిచినప్పుడు పొంగిపోలేదు...ఓటమికి కుంగిపోము... ఎప్పుడైనా మా పార్టీ ప్రజల కోసం ప్రజా ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ శ్వేత పత్రాలతో నాటకాలుమొదలుపెట్టింది. 10 సంవత్సరాల కోసం, ప్రజల కోసం పనిచేసిన మన ప్రభుత్వంపైన దుష్ప్రచారానికి తెరలేపింది. అందుకే 10 సంవత్సరాలపాటు ప్రజలందరితో కలిసి కష్టపడి, చెమటోడ్చి తెలంగాణ కోసం చేసిన అభివృద్ధిని, ఆస్తుల రూపకల్పనను స్వేద పత్రం పేరుతో మనం ప్రకటించాం. అప్పులు కాదు... ఆస్తుల సృష్టించాం బంగారుపళ్ళెంలో పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్కు అప్పజెప్పం. అదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గ్రామం నుంచి రాజధాని హైదరాబాద్ దాకా ప్రతి చోట అనేక వేలకోట్ల ఆస్తులను సృష్టించామని అయన అన్నారు.

## ఖమ్మం లోక్ సభ నుంచి పోటీ చేస్తానన్న మల్లు భట్టి భార్య...

**తనకు మాత్రమే హక్కు ఉందన్న రేణుకా చౌదరి**

**పార్లమెంట్ బరిలో నిలుస్తారనే ప్రచారం జరుగుతోంది వాస్తవమే అన్న మల్లు భట్టి భార్య**

**ప్రజల నుంచి ప్రచారం జరుగుతోందని వ్యాఖ్య**

**కొత్త వాళ్లు పోటీ చేస్తారనే మాటలు కథలేనని.. అవి నమ్మవద్దన్న రేణుకా చౌదరి**



ఖమ్మం లోక్ సభ స్థానంపై కాంగ్రెస్ పార్టీలో పోటా పోటీ కనిపిస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని ఓ ఇంటర్వ్యూలో చెప్పగా.. తనకే హక్కు ఉందని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి కౌంటర్ ఇచ్చారు. మల్లు భట్టి సతీమణి నందిని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... తాను ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలుస్తానని ప్రచారం జరుగుతున్న మాట వాస్తవమేనని.. అది ప్రజల నుంచి వచ్చిన ప్రచారమని... దానిని ఎవరూ ఆపలేరన్నారు. ప్రజలు తనను ఖమ్మం ఎంపీ కావాలని కోరుకుంటున్నారని... పోటీ చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి స్పందించారు. ఖమ్మం లోక్ సభ నుంచి పోటీ చేసే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు. కొత్తగా వచ్చిన వాళు చెప్పేవి అన్నీ కథలేనని.. అవేవీ నమ్మవద్దన్నారు. రేణుకా చౌదరి కోరుకున్నదంటే కాదనే శక్తి ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు.

## ఖమ్మంలో కుప్పకూలిన నిర్మాణంలోని వంతెన




**ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో భాగంగా వైరా-మధిర మధ్య భారీ వంతెన నిర్మిస్తున్న విషయం తెలిసిందే. గురువారం మధ్యాహ్నం బ్రిడ్జిపై సిమెంట్ కాంక్రీట్ పోస్తుండగా స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. వైరా మండలం సోమవరం దగ్గర ఈ ఘటన జరిగింది. భారీ శబ్దం రావడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. వంతెన మీద ఉన్న కూలీలు ప్రాణాలు రక్షించుకునేందుకు బ్రిడ్జిపైనుంచి కిందకు దూకేశారు. దీంతో పలువురు కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం, నాసిరకంగా నిర్మించడం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను హెచ్‌డీ ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ నిర్మిస్తుంది.

## ఈడీ ఎదుట హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్



**హైదరాబాద్:** చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఎన్నికల ముందు హైదరాబాద్‌లో నమోదైన హవాలా, ఫెమా కేసుకు సంబంధించి ఆయన ఈడీ విచారణకు హాజరయ్యారు. ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలో పెద్ద ఎత్తున నిధుల డిపాజిట్ల పై కేసు నమోదైన విషయం తెలిసిందే. విశాఖ ఇండస్ట్రీ నుంచి ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలో రూ.8 కోట్ల పైచిలుకు నిధుల లవాదేవీలపై ఎన్నికల ముందు హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య జరిగిన రూ.100 కోట్ల లావాదేవీల వ్యవహారంలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. అలాగే డిపాజిట్లకు సంబంధించి ఈడీ ఆరా తీస్తోంది. దీనిపై ఇవాళ వివేక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కాగా గత ఏడాది నవంబర్‌లో విశాక సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి, రూ.కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏకగ్రీవం!



-మొదటి పేజి తరువాయి

పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 2021 నవంబర్‌లో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి పదవీ కాలం 2027 నవంబర్ వరకు ఉంది. కానీ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచిన వెంటనే ఇద్దరు తమ ఎమ్మెల్సీ పదవులకు(డిసెంబర్ 9వ తేదీన) రాజీనామా చేశారు. దీంతో జనవరి 4వ తేదీన ఈ రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నిక కోసం వేరువేరుగా ఓటింగ్ నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. అయితే శాసనసభలో కాంగ్రెస్‌కు తగినంత సంఖ్యాబలం ఉండడంతో.. రెండూ తమ స్థానాల్లో గెలుపు ఖాయమని కాంగ్రెస్ ధీమాలో ఉంది. మరోవైపు వేర్వేరుగా షెడ్యూల్ విడుదల చేయడంతో.. వేర్వేరుగా ఓటింగ్ నిర్వహించాల్సి వస్తుండడంపై బీఆర్ఎస్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.

**ఈసీ షెడ్యూల్**

జనవరి 4వ తేదీన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

జనవరి 11వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

జనవరి 18వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

జనవరి 19వ తేదీ నామినేషన్ల పరిశీలన

**నామినేషన్ల ఉపసంహరణకు జనవరి 22వ తేదీ వరకు గడువు**

2024 జనవరి 29వ తేదీన ఎన్నికల నిర్వహణ

ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు పోలింగ్.. అదే రోజు సాయంత్రం కౌంటింగ్, ఫలితాల వెల్లడి

ఫిబ్రవరి 1 వ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి

## ఆన్‌లైన్‌లోకి ఎక్కించేశారు!

-మొదటి పేజి తరువాయి

'అభయహస్తం' దరఖాస్తులతో పాటు రేషన్‌కార్డులు, ఇతరత్రా అవసరాలకు సంబంధించిన దరఖాస్తుల్ని సైతం అధికారులు స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజైన ఈ నెల 6వ తేదీ వరకు సదరు అర్జీలు 5,73,069 అందినట్లు జీహెచ్ఎంసీ ప్రకటించింది. అభయహస్తం కింద అప్పటి వరకు 19,01,256 దరఖాస్తులు అందినట్లు ప్రకటించినప్పటికీ.. ఆన్‌లైన్ ప్రక్రియ ముగిసేటప్పటికి వాటిని 19,06,137గా తేల్చారు. స్వీకరణ చివరి రోజున ఆలస్యంగా అందిన అర్జీలు అప్పుడు లెక్కలోకి రాకపోవడమో.. ఆ తర్వాత ఆయా కార్యాలయాల్లో స్వీకరించిన వినతులు కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్లనో ఈ సంఖ్య పెరిగి ఉంటుందని చెబుతున్నారు.

**గాలిలో దరఖాస్తులతో ఆందోళన**

గ్యారంటీల దరఖాస్తుల్ని బయటి వ్యక్తులతో తరలిస్తుండగా అవి గాల్లోకి ఎగిరి పోవడంతో ఎవరి దరఖాస్తులైనా పోయాయేమోననే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అధికారులు మాత్రం ఏ ఒక్క దరఖాస్తూ పోలేదని ప్రకటించారు. జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వ్యక్తం కావడంతో ఆ తర్వాత తగిన శ్రద్ధ చూపారు. ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఐదువేల మందికి పైగా ఆపరేటర్లతో కంప్యూటరీకరణ పూర్తి చేయించారు. రేషన్‌కార్డులు, ఇతరత్రా ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులు సర్కిల్, జోన్‌ల వారీగా అధికారులు వెల్లడించలేదు. వీటిలో రేషన్ కార్డులవే అత్యధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

**గ్యాస్, పెన్షన్ల కోసం**

అభయహస్తం కింద ఐదు పథకాలకు దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో మహాలక్ష్మి కింద మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్‌ల కోసం ఎక్కువ మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏ స్కీమ్‌కు ఎందరు దరఖాస్తుచేసుకున్నారనేది వెల్లడయ్యేందుకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రాసెసింగ్ పూర్తి కావాల్సి ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనలో ఉన్నందున ఆయన తిరిగి వచ్చాక ఈ దరఖాస్తులకు సంబంధించిన తదుపరి ప్రక్రియపై స్పష్టత రానుందని జీహెచ్ఎంసీ అధికారులు అధికారులు చెబుతున్నారు.

**ఫిబ్రవరి నుంచి మహిళలకు 2,500**

తెలంగాణలోని మహిళలకు రేవంత్ సర్కార్ త్వరలో గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన రెండో రోజే ఆరు గ్యారెంటిలో రెండు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కార్డు పరిమితి రూ. 15 లక్షలకు పెంచింది. తాజాగా మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. తాజాగా మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. బడ్జెట్‌లో ఈ స్కీం కోసం నిధులు కేటాయించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఏటా రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహాలక్ష్మి గ్యారెంటీలో భాగంగా ఈ పథకం అమలు చేయనుంది. ఎంపీ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే అమలు చేసే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. కుటుంబంలో ఒక మహిళకు మాత్రమే ఈ పథకం వర్తించనున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డు ప్రామాణికంగా పథకం అమలు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, ట్యాక్స్ చెల్లించే వారికి ఈ పథకం వర్తించకపోవచ్చు. భర్త ట్యాక్స్ కట్టినా లేదా ఊూ రిటర్న్ ఫైల్ చేసిన అర్హులు కాదని సమాచారం. దీనిపై మరికొన్ని రోజుల్లో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## సంపాదకీయం

# భూకాలుష్యాన్ని అరికట్టాలి

ప్రకృతి ప్రసాదితమైన భూమిని మానవుడు తన స్వార్థప్రయోజనాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. మానవ జాతి మనుగడకు ఆధారమైన భూమిని శాస్త్రసాంకేతిక రంగాల్లో సంభవించిన పలుమార్పులను ప్రణాళికా రహితంగా అభివృద్ధి పేరుతో విధ్వంసం చేస్తు 'ఆహార కొరత'ను సృష్టించడం వల్ల దేశంలో ఆకలి కేకలు రాజ్యమేలుతున్నాయి. ఆహారం జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తూ పర్యావరణ విధ్వంసం అప్రతిహతంగా కొనసాగుతోంది. 'గృహ వ్యర్థాలు' చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో భూసారం దెబ్బ తింటున్నది. ప్రస్తుతం మన దేశంలో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువ చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. మార్కెట్‌లో ప్లాస్టిక్ వినియోగం పెరిగింది. వస్తువుల నిలువ, రవాణాలో ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగిస్తున్నారు. వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ వుండడం వల్ల భూమి ఉత్పాదకత శక్తి తగ్గుతుంది. జాతీయ ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గి ప్రజల ఆదాయాలు, జీవనప్రమాణాలు కొనుగోలుశక్తి ఆశించిన మేరకు పెరగలేదు. పశువులు, పక్షులు ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించింది. 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక' ప్రకారం భారత్‌లో ఏటా 56 లక్షల టన్నుల చెత్త పోగుపడుతుంది. ఈస్థితి ఇలానే కొనసాగితే 2020 నాటికి దేశంలో 12 బిలియన్ల చెత్తను శుభ్రపరచడానికి వందల సంవత్సరాలు పడుతుందని ఆ సంస్థ తన సర్వేలో వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు భూ కాలుష్యా న్ని అరికట్టడానికి సమగ్రమైన విధానాలను అమలు చేయాలి. పెరుగుతున్న జనాభాను అరికట్టాలి. భూమి ఉత్పాదకతను పెంచాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ వినియోగంపై జరిమానా విధించాలి. ప్రభుత్వం ఐర్లాండ్ దేశంలో మాదిరి ప్లాస్టిక్ వినియోగంపై భారీ జరిమానాలువిధించాలి. మలేషియాలో జరిమానాల మూలంగా ప్లాస్టిక్ వినియోగం 94% తగ్గింది. చిత్తడి నేలల పెంపకం, సామాజిక వనాల పెంపకం చిట్టడవుల సంరక్షణ, ఉద్యాన వనాలు, పబ్లిక్ పార్కులు ప్రజల రిక్రియేషన్ సౌకర్యాలు కలిగించాలి. పబ్లిక్ పార్కుల నిర్వహణ పాలనలో నగరాలలో 'రెసిడెన్షియల్ అసోసియేషన్స్‌కు భాగస్వామ్యం కలిగించాలి. పచ్చదనం, పరిశుభ్రత 'స్వచ్ఛభారత్' కార్యక్రమాలలో స్వచ్ఛందంగా ప్రజల పౌర సమాజం భాగస్వామ్యం పెరగాలి. భూమి, నీరు, సహజ వనరుల సంరక్షణ ఉద్యమంగా కొనసాగాలి. జీవావరణం, పర్యావరణం కాలుష్య నియంత్రణ సమన్వయంతో ఏక (ఒకే) కాలంలో జరుగాలి. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపట్ల అవగాహన, చైతన్య సదస్సులు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం, యువత, సామాజిక, సాంస్కృతిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించాలి. సమాజంలో భూమి రక్షణ స్పృహను స్ఫూర్తిని పెంచాలి. రండి భూమిని కాపాడదాం. భూమికి ప్రత్యామ్నాయం లేదు. భూమి రక్షణ సమాజం సామాజిక బాధ్యతగా గుర్తెరిగి మసులుకుందాం. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ విధానాలను గ్రామీణ ప్రాంతాలలో విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి. పంటల అధికోత్పత్తి కోసంభూమిని కాలుష్యం పరిచే రసాయనిక ఎరువులు, ఫెస్టిసైడ్స్ (పురుగు మందుల) వాడకాన్ని తగ్గించాలి. నీటి నిలువ, భూమి కోత నివారణ, నీటి కాలువల నిర్వహణ విధానాల మీద వ్యవసాయదారులతో, వ్యవసాయ కూలీలతో అవగాహన, చైతన్య సదస్సులు నిర్వహించాలి. భూ కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదు. చెత్త, వ్యర్థాల శుద్ధి తగినంత రీసైక్లింగ్ పునరుత్పాదక శక్తుల అమలు పారిశ్రామిక, దేశీయ వ్యర్థాలను శుద్ధి చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల కాలుష్యాన్ని అరికట్టాలి. వర్షాల వల్ల వచ్చే వరదల తాకిడి నుండి భూమి కోతకు గురికాకుండా వరద నీటి నిలువ నిర్వహణను మెరుగుపరచాలి. చిన్న నీటి వనరులను గొలుసుకట్టు చెరువులను ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. భూమిపై జనాభాను పెంచగలం కాని భూమిని పెంచలేం. సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి. సోలార్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే కార్యాచరణతో ప్రభుత్వాలు ముందుకు వచ్చి భూరక్షణే జన రక్షణ అన్నస్పృహను సమాజంలో కలిగించాలి. ప్రకృతి రక్షణే లక్ష్యంగా సమగ్ర ధరిత్రి విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలి. పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగించాలి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి. పునర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్, బ్యాగులనే వాడాలి. భూమి సంరక్షణ పాఠశాల, కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి భూమి రక్షణ పట్ల విద్యార్థులకు చైతన్యం కల్పించాలి. మానవులు, పరిశ్రమలు చేసే కాలుష్యం వల్ల ప్రపంచ ఉష్ణోగ్రత పెరిగిపోతున్నది. సమస్త భూగోళం వినాశం దిశగా అడుగులు వేస్తోంది. మన వారసులకు సిరిసంపదలు, ఆహ్లాదకరమైన భూమిని కాకుండా కలుషితమైన వాతావరణాన్ని వారసత్వ ఆస్తిగా ఇవ్వబోతున్న దుస్థితిరాకుండా జాగ్రత్తపడాలి. భూరక్షణే జనరక్షణ లక్ష్యం గా సమగ్రమైన భూరక్షణ విధానాలను ప్రభుత్వం అమలు చేయాలి.

# ఆర్థిక పతనం దిశగా చైనా!

చైనాలో ఏం జరుగుతోంది? చాలా మందికి అర్థంగాని, గందరగోళ పరిచే ప్రశ్న. అక్కడి వ్యవస్థ, ఆర్థికరంగం గురించి గతంలో చెప్పిన, వర్తమానంలో చెబుతున్న జోస్యాల సంగతేమిటి? భారత ఉత్పాదక రంగ పిఎంఐ (పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్) 2023 డిసెంబర్‌లో పద్దెనిమిది నెలల కనిష్టానికి నవంబరులో ఉన్న 56 నుంచి 54.9 కి తగ్గిందన్నది వార్త. ఎందుకటా కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బలహీనంగా పెరగడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ సూచిక 50 అంతకు మించి ఉంటే ఉత్పాదక రంగం విస్తరిస్తున్నట్లు, తగ్గితే దిగజారుతున్నట్లు లెక్క. గడచిన 30 నెలలుగా 50కి పైగా నమోదు అవుతోంది. చైనాలో నవంబరులో ఉన్న 50.7 పిఎంఐ డిసెంబరులో 50.8కి పెరిగిందని కాయిక్సిన్ సర్వే వెల్లడించింది. చిత్రం ఏమిటంటే చైనా ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం గడచిన ఆరు నెలల్లో డిసెంబరులో ఫ్యాక్టరీ ఉత్పాదకత తగ్గింది.

ప్రభుత్వం సర్వేకు ఎంచుకున్న బడా కంపెనీలకు, కాయిక్సిన్ ఎంచుకున్న చిన్న, మధ్య తరహా సంస్థలు కాస్త బాగా పని చేస్తున్నట్లు కొందరు అదీ ఇదీ రెండు సరైనవే అని చెప్పారు. చైనాలో జరుగుతున్న ఆర్థిక మార్పులు కొన్ని సమస్యలను ముందుకు తెచ్చిన మాట వాస్తవం. గతంలో శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న పరిశ్రమలు, వ్యాపారాల స్థానంలో ఆధునిక ఉత్పాదక, సాంకేతిక మార్పులు ప్రవేశించాయి. ఈ కారణంగా ఉపాధి రంగం మీద కొన్ని ప్రతికూల ప్రభావాలు పడి సర్దుబాటు సమస్య తలెత్తింది. ఇది ప్రతి దేశంలోనూ జరిగిందే, జరుగుతున్నదే. ఒకనాడు మన దేశంలో సాధారణ డిగ్రీ చదువుకుంటే మెరుగైన ఉపాధి లభించేది.ఇప్పుడు అది కొరగానిదిగా మారింది. దాన్ని చేతపట్టుకొని ఉపాధి పొందలేకపోతున్నారు. అందుకే మన కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పథకాలను అమలు జరుపుతున్నది. అది ఎంత మేరకు పనికి వచ్చేది, దానిలో శిక్షణ లేకుండా సర్టిఫికెట్లు ఇస్తూ ఎంత అవినీతి జరిగేదీ, నైపుణ్య పాలు ఎంత అన్నది వేరే సంగతి. చైనాలో పరిశ్రమల్లో వస్తున్న మార్పులు శిక్షణ సమస్యలనే ముందుకు తెస్తున్నాయి. వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఉంది అంటే కొందరికి నమ్మకం కలగడం లేదు. చైనా ఏం చెప్పినా, ఏం చేసినా నమ్మనివారు ఎప్పుడూ ఉంటారు.

మార్కెట్లో అనిశ్చితి కారణంగా జపాన్‌లో కూడా ఫ్యాక్టరీ కార్యకలాపాలు తగ్గాయి. పిఎంఐ అంతకు ముందు నెలలో ఉన్న 48.3 నుంచి డిసెంబరులో 47.9కి తగ్గింది. యాభై కంటే తక్కువగా ఉన్నప్పటికీ జపాన్ మాంద్యంలో ఉందని చెప్పరుగానీ అంతకంటే ఎక్కువ ఉన్న చైనాలో మాంద్యం ఉందని చిత్రిస్తారు. పిఎంఐలను బట్టే మాంద్యాల్లోకి పోయినట్లు లేదా బయటపడినట్లు పూర్తిగా చెప్పలేము. అది ఒక సూచిక మాత్రమే. చైనా, ఇతర దేశాల కంటే మన దేశ సంయుక్త పిఎంఐ ఎక్కువగా కనిపిస్తోంది. అదే వాస్తవమైతే వస్తు, సేవల ఎగుమతుల్లో అది ప్రతిబింబించాలి. 2023 గణాంకాలు ఇంకా ఖరారు కానందున 2022ను ప్రామాణికంగా తీసుకుంటే ప్రపంచంలో తొలి పది వస్తు ఎగుమతి దేశాల జాబితాలో మనకు చోటులేదు. పోనీ అంతర్గత డిమాండ్‌పెరిగితే డిసెంబరు నెలలో వస్తూత్పత్తి పిఎంఐ పద్దెనిమిది నెలల కనిష్టానికి ఎందుకు తగ్గినట్లు? విజువల్ కాపిటలిస్ట్ డాట్‌కావ్న్ సేకరించిన సమాచారం ప్రకారం 2022లో వివిధ దేశాల వస్తు ఎగుమతులు ఇలా ఉన్నాయి. 1. చైనా 3.6 లక్షల కోట్ల డాలర్లు, 2. అమెరికా 2.1ల. కో.డా, 3.జర్మనీ 1.7లక్షల కోట్ల డాలర్లు, 4. నెదర్లాండ్స్ 965.5 బిలియన్ డాలర్లు, 5. జపాన్ 746.9 బి.డా, 6. దక్షిణ కొరియా 683.6 బి.డా, 7. ఇటలీ 656.9 బి.డా, 8. బెల్జియం 632.9 బి.డా, 9. ఫ్రాన్స్ 617.8 బి.డా, 10. హాంకాంగ్ 609.9 బి.డా, 11. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 598.5 బి.డాలర్లుగా ఉన్నాయి. మన ఎగుమతులు 453.58 బి.డాలర్లు.



ముందే చెప్పుకున్నట్లు పిఎంఐ ఒక దేశ ఆర్థిక రంగ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదు. అది ఇతర దేశాల పరిస్థితిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 2015 డిసెంబరు రెండున మింట్ పత్రిక విశ్లేషణలో వివిధ దేశాల పిఎంఐల వివరాలను ఇచ్చింది. దాని ప్రకారం జపాన్ 52.6 తో అగ్రస్థానంలో ఉండగా భారత్ 50.3, తైవాన్ 49.5, వియత్నాం 49.4, దక్షిణ కొరియా 49.1, చైనా 48.6, మలేషియా 47, ఇండోనేషియా 46.6గా ఉంది. అంటే మన దేశం అప్పుడే చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లే. అలాంటిది ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఎగుమతుల్లో ఎందుకు ఎదుగుదల లేదు. మేకిన్, మేడిన్ ఇండియాల జాడ ఎక్కడ? పిఐబి 2022 జూలై 29న విడుదల చేసిన సమాచారం ప్రకారం 2017 18లో జిడిపిలో వస్తు ఎగుమతుల శాతం 11.4 కాగా, 2021 22లో 13.3 శాతంగా పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల సగటు 11.78 శాతం ఉంది. వస్తు, సేవల ఎగుమతులు ఈ కాలంలోనే 18.8 శాతం నుంచి 21.4 శాతం మధ్య ఉన్నాయి. సగటు 19.5 శాతమే ఉంది. అందువలన వాటిలో కూడా పెద్దగా పెరుగుదల లేదు. మాక్రోట్రెండ్స్ అనే పోర్టల్ నిర్వహిస్తున్న సమాచారం ప్రకారం 2004 నుంచి 2013 వరకు ఏటా సగటున మన దేశ జిడిపిలో 22.1% ఎగుమతులు జరిగాయి. ఈ లెక్కన మోడీ ఏలుబడిలో దిగుమతులు పడిపోయినట్లా, పెరిగినట్లా ? చైనాలో మాంద్యం%ా% ఒప్పుకొన్న జిన్‌పింగ్ అనే శీర్షికలతో పాటు అనేక వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఆర్థికంగా చైనా ఎంతో ఇబ్బందుల్లో ఉందని, వాణిజ్యాలు గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నా యని, జనాలు ఉపాధి పొందలేకపోతున్నారని, కొంత మందికి రోజువారీ అవసరాలు తీరడం లేదని, వర్తమాన స్థితి గురించి దేశాధినేత జి జిన్‌పింగ్ నూతన సంవత్సర సందేశంలో చెప్పినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అసలు చైనా నేత ఏం చెప్పారు? జి జిన్‌పింగ్ చైనా భాషలో ఇచ్చిన సందేశాన్ని విదేశీ మంత్రిత్వశాఖ ఆంగ్లంలో అనువదించి విడుదలచేసింది. దానిలో అనేక ఆకాంక్షలను వెలిబుచ్చారు. వాటితో పాటు దిగువ మాటలను చెప్పారు. 'ప్రయాణంలో మనం కొన్ని ఎదురు గాలులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సంస్థలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. కొంత మంది పౌరులు ఉపాధిని వెతుక్కోవడంలో, మౌలిక అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాలు వరదలు, తుపాన్లు, భూకంపాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్నాయి. ఇవన్నీ నా మదిలో అగ్రభాగాన ఉన్నాయి'. ఈ మాటలను పట్టుకొని చైనా ఆర్థిక స్థితి గురించి చిలవలు పలవలుగా వ్యాఖ్యానాలు చేశారు. జిన్‌పింగ్ గడచిన సంవత్సరంలో చైనా ఎదుర్కొన్న అంశాలను ప్రస్తావించారు. సాధించిన విజయాలను కూడా పేర్కొన్నారు. వాటిని విస్మరించి ఇబ్బందుల్లో ఉందన్న ప్రచారం చేస్తున్నారు. దాని వలన కొంత మంది తప్పుదారి పట్టడం తప్ప చైనాకు వచ్చే నష్టమేమీ లేదు. ఇక్కడ గమనించాల్సిందేమంటే చైనా జిన్‌పింగ్ దాచేందుకు ప్రయత్నించలేదు. ఇంతకీ అసలు మాంద్యం అంటే ఏమిటి? చైనాలో ఆ పరిస్థితి ఉందా? మందగమనం అంటే మాంద్యమని అర్థమా? న్యూయార్క్ టైమ్సు పత్రికలో 1974లో రాసిన ఒక విశ్లేషణలో అమెరికా కార్మిక గణాంకాల కమిషనర్ జూలియస్ షిష్కిన్ ఒక భాష్యం చెప్పారు. వరుసగా రెండు త్రైమాసిక (ఆరు నెలలు) కాలాల్లో వాస్తవ జిఎన్‌పి (జాతీయ మొత్తం ఉత్పత్తి) తగ్గినా, ఆరునెలల్లో పారిశ్రామిక ఉత్పత్తి పతనమైనా దాన్ని మాంద్యం అంటారు. దీని తీవ్రత నిజ జిఎన్‌పి 1.5 శాతం తగ్గినపుడు, వ్యవసాయేతర ఉపాధి 15 శాతం పతనమైనపుడు, నిరుద్యోగం రెండు శాతం పెరిగి ఆరు% స్థాయికి చేరినపుడు, ఇక వ్యాప్తి గురించి చెప్పాల్సి వస్తే వ్యవసాయేతర రంగంలో 75% పైగా పరిశ్రమల్లో ఆరు నెలలు, అంతకు మించి ఉపాధి తగ్గినపుడు మాంద్యంలో ఉన్నట్లు పరిగణించాలని షిష్కిన్ చెప్పాడు. ఇలాంటి పరిస్థితి చైనాలో ఉందా ? జిన్‌పింగ్ నోట మాంద్యం అనే మాట వచ్చిందా ? కరోనా తరువాత చైనా ఆర్థిక రంగం మందగమనంలో ఉంది తప్ప మాంద్యంలో కాదు. చైనాలో గడచిన నాలుగున్నర దశాబ్దాల పారిశ్రామిక విధానం వేరు, ఇప్పుడు అనుసరిస్తున్నది వేరు. తన ఉత్పత్తిని పెంచుకొనేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకున్న చైనా ఇప్పుడు స్వంతంగా రూపొందించుకున్నదానితో ఆ రంగంలో ముందున్న దేశాలతో పోటీపడేందుకు చూస్తోంది. సాంప్రదాయ పరిశ్రమల స్థానంలో ఆధునికమైనవి వస్తున్నాయి. వాటికి అవసరమైన పరిశోధన, అభివృద్ధి ఖర్చులో మన వంటి దేశాలతో పోలిస్తే ఎంతో ముందున్నా ధనిక దేశాలతో పోలిస్తే ఇంకా వెనుకబడే ఉంది. దాన్ని అధిగమించే క్రమంలో ఉంది. అడ్డుకొనేందుకు పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. దానిలో భాగమే చిప్ వార్. కృత్రిమమేధ (ఎఐ)లో పశ్చిమ దేశాలకు సవాలు విసురుతోంది. చైనా అంటే ఇష్టం లేని మీడియా సంస్థలు అక్కడ జరుగుతున్న దాని గురించి జనాలను తప్పు దారి పట్టిస్తున్నాయి. వైఫల్యాలను వారేమీ దాచడం లేదు. చైనా గురించి గతంలో చెప్పినవన్నీ అర్ధసత్యాలుగానూ, అవాస్తవాలుగా తేలా యి. కూలిపోతుంది, విఫలమవుతుందని చెప్పిన జోస్యాలన్నీ తప్పాయి. గతంలో మాదిరి రెండంకెల పెరుగుదల లేదు గానీ ధనిక దేశాల కంటే వృద్ధిరేటు అధికంగా ఉంది. అవి పతనం కానపుడు చైనాకే ఆ దుర్గతి ఎలా పడుతుంది? ఇంత చిన్న తర్కాన్ని అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నామా?

# హిందీ సాహిత్య దిగ్గజం

డాక్టర్ హరివంశ్ రాయ్ బచ్చన్ ( 1907 నవంబరు 27 - 2003 జనవరి 18) 20 వ శతాబ్దం ప్రారంభంలో హిందీ సాహిత్యంలోని నయీ కవితా సాహిత్య ఉద్యమం లోని భారతీయ కవి. హిందీ సాహిత్యంలో సాటిలేని వారసత్వా న్ని మిగిల్చిన సాహిత్య దిగ్గజం ఆయన. 20వ శతాబ్దపు ఛాయా వాద ఉద్యమం మార్గదర్శకునిగా పరిగణించబడే హరివంశ్ రాయ్ బచ్చన్ గురించి ప్రస్తావించ కుండా హిందీ సాహిత్యం గురించి ప్రస్తావిం చడం సాధ్యం కాదు. 60 సంవత్స రాల పాటు సాగిన సాహిత్య జీవితంతో, బచ్చన్ 30కి పైగా కవితలు రాశారు. ప్రతి ఒక్కటి శక్తివంతమైన చిత్రాలతో, సమ కాలీన సామాజిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉన్నాయి. హరివంశ్ రాయ్ బచ్చన్ బ్రిటిష్ ఇండియా లోని యునైటెడ్ ప్రావి న్సెస్ ఆఫ్ ఆగ్రా లోని ప్రతాప్ గఢ్ జిల్లాకు చెందిన బాబు పట్టి గ్రామం లో కాయస్థ కులంలోని శ్రీవాస్తవ వంశానికి చెందిన అవధి భారతీయ హిందూ కుటుంబంలో నవంబర్ 27, 1907న జన్మించారు. ఆయన ముందు శ్యామాను వివాహం చేసుకోగా, ఆమె త్వరగా మరణించడంతో మళ్లీ తేజీ బచ్చన్‌ను వివాహం చేసుకున్నారు. అనేక ప్రసిద్ధ కవితలు వ్రాసారు. సిల్సిలా (1981), ఆలాప్ (1977) మరియు ఫిర్ భీ (1972) అనే బాలీవుడ్ చిత్రాలలో గీత రచయి తగా కూడా పనిచేశారు.1941 నుండి 1957 వరకు, అలహా బాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల విభాగంలో అధ్యాపకునిగా బోధిం చారు. ఆ తరువాత రెండు సంవత్స రాలు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన సెయింట్ కాథరీన్ కళా శాలలో ప్రఖ్యాత ఐరిష్ రచయిత డబ్ల్యూ.బి.యీట్స్ రచనలపై పి.హెచ్.డి చేసారు. కేంబ్రిడ్జ యూనివర్శిటీలో పి హెచ్ డి చేసిన మొదటి భారతీయునిగా



గుర్తింపు పొందారు. హరివంశ్ రాయ్ హిందీ కవిత్వం రాసేటప్పుడు సాధారణంగా సాంప్ర దాయంగా ఉపయోగించే శ్రీవాస్తవ వంశ పేరుకు బదులుగా "బచ్చన్" (బాలుడు) అనే కలం పేరును ఉపయో గించారు. భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత, అలహాబాద్ విశ్వ విద్యాలయంలో ఆంగ్ల సాహిత్యం బోధించారు. అలహా బాద్‌లోని ఆల్ ఇండియా రేడియోలో కూడా పని చేశారు. బచ్చన్ అనేక హిందీ భాషలలో (హిందూస్థానీ, అవధి) నిష్ణాతులు. దేవనాగరి లిపిలో రాసిన కవితల్లో హిందూస్థానీ పదజాలం విస్తృతంగా వాడారు. ఒమర్ ఖయ్యామ్ చేత పర్షియన్, ఉర్దూ కవిత్వం పట్ల ప్రభావితమయ్యారు. బచ్చన్ తన ప్రారంభ రచన మధుశాల ద్వారా అనూహ్య గుర్తింపు పొందారు. సామాన్యుడి దృక్కోణంలో రాసిన ఆయన కవితలు దేశంలోని అసంఖ్యాక సామాన్యులకు స్వరం వినిపిం చాయి. బచ్చన్ కవిత్వం స్వేచ్ఛ కోసం సామాన్యుని కోరిక, జీవితం, మరణం, ప్రేమ, వాంఛ మొదలైన అనేక ఇతి వృత్తాలతో ముడి పడి ఉంది. హరివంశ్ రాయ్ అనేక కవితలు ఆయన వ్యక్తిగత జీవితం, విషాదాల నుండి ప్రేరణ పొందాయి. బచ్చన్ రచించిన చాలా కవితలలో ప్రేమికుడి వేదన ప్రధానమైన ఇతివృత్తాలలో ఒకటిగా నిలిచింది. మధుశాల అనేది 135 పద్యాల కవిత్వం, ఇది హరివంశరాయ్ బచ్చన్‌ను ఎనలేని గుర్తింపు తెచ్చి పెట్టింది. ఆంగ్లం, మలయాళం, బెంగాలీ మరియు మరాఠీలోకి అనువదించ బడింది. హరివంశ్ రాయ్ బచ్చన్ రచించిన అత్యంత ప్రజాదరణ పొందిన కవితలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వారికి ప్రేరణగా బచ్చన్ అగ్నిపథ్' అనే కవితను రాశారు. 1969లో సాహిత్య అకాడమీ అవార్డుతో బచ్చన్ ను సత్క రించారు. 1976 లో హిందీ సాహిత్యానికి చేసిన సేవకు గాను పద్మ భూషణ్ పురస్కారాన్ని అందు కున్నారు. ఆయన భార్య తేజీ బచ్చన్ సామాజిక కార్యకర్త. హరివంశ్ రాయ్ కుమారుడు, మనుమడు పరిచయం అక్కరలేని ప్రఖ్యాత హిందీ నటులు అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్. హిందీ సాహిత్యంలో తనదంటు ప్రత్యేక ముద్ర వేసుకున్న బచ్చన్ దీర్ఘకాలిక అనారోగ్యానికి గురై, 2003 జనవరి 18న తనువు చాలించారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## దివంగత నేత ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భముగా కెపిహెచ్బి రమ్యా గ్రౌండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా నరసింగరావు, కొండూరు నారాయణరాజు, జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విశ్రాంత డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ యంపరాల సాంబశివరావు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు కళామతల్లి ఆశీర్వాదం పొందారు. సంక్షేమం అనే పదానికి మారుపేరు ఆయనది. ఆకలితో అలమటిస్తున్న ఎందరో పేదల్ని రూపాయికి బియ్యంతో ఆదుకున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తెలుగువారు ఆత్మగౌరవంతో తలెత్తుకోగలుతున్నారంటే దానికి కారకులైన వారిలో ఎన్టీఆర్ ఒకరు. అందుకే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారుని అన్నారు.

## జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను కలిసిన మజర్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఇటీవల ఆదిలాబాద్ జిల్లాకి బదిలీపై వచ్చిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ను జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని ఎస్పీ అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులపై దృష్టి సారించాలన్నారు. ఎస్పీని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు, తదితరులు ఉన్నారు.

## పవర్ ..వార్...

**హైదరాబాద్ :** తెలంగాణలో విద్యుత్ విషయంలో హైవోల్టేజ్ రాజకీయాలు జోరందుకున్నాయి. విద్యుత్ విషయంలో కేసీఆర్ సర్కార్ అంతా పైన పటారం లోన లొటారం అన్న చందంగా వ్యవహరించిందని విద్యుత్ సంస్థల సంక్షోభాన్ని దాచిపెట్టి గొప్పలకు పోయిందని రేవంత్ రెడ్డి సర్కార్ ధ్వజమెత్తింది. ఈ మేరకు విద్యుత్ రంగంపై శ్వేతపత్రాన్ని సైతం విడుదల చేసి బీఆర్ఎస్ పాలన నిర్వాకాన్ని బయటపెట్టే ప్రయత్నం చేసింది. దీంతో ఇరు పార్టీల మధ్య కరెంట్‌పై పవర్ ఫుల్ డైలాగ్ వార్ నడిచింది. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ నగరంలో పవర్ కట్స్‌పై అధికారులు చేసిన ప్రకటన మరోసారి ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది.రాబోయే సమ్మర్ డిమాండ్ ను ఎదుర్కొనేందుకు టీఎస్ ఎస్పీడీసీఎల్ సబ్ స్టేషన్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జనవరి 17 నుంచి ఫిబ్రవరి 10 వరకు జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 15 నిమిషాల నుంచి 2 గంటల పాటు నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు షెడ్యూల్ వివరాలను విడుదల చేశారు.దీంతో ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య సోషల్ మీడియాలో మాటల తూటాలు పేలుతున్నాయి. కాంగ్రెస్ వస్తే పవర్ కట్ ఉంటుందని గతంలోనే కేసీఆర్ చెప్పారని బీఆర్ఎస్ మద్దతుదారులు వ్యాఖ్యలు చేస్తుంటే ఈ కామెంట్స్‌కు కాంగ్రెస్ మద్దతుదారులు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. అధికారులు విడుదల చేసిన షెడ్యూల్‌లో స్పష్టంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకే ఏరియాల వారీగా పవర్ కట్ చేస్తున్నట్లు పేర్కొన్నారని అయినా బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడుతున్నారు

## పులులు కొట్టుకొని చనిపోయాయా

**అదిలాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని దరిగాం అడవుల్లో రెండు పులులు మృత్యువాత పడిన ఘటనలో బాధ్యులైన నలుగురు అధికారులపై ఆటవీశాఖ చర్యలు తీసుకుంది. కాగజ్ నగర్ ఈఆూ టి.వేణుబాబు, ఈఖీూ వేణుగోపాల్ తో పాటు ఆఎ.ఖీ.ూ. పోశెట్టి, ఈఖా శ్రీకాంత్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ నలుగురు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, పులులు మృతి చెందడంతో పాటు అటవీ భూమిలో తాజా ఆక్రమణలు జరిగాయని అటవీశాఖ నిర్ధారించింది. పులులను కాపాడుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వాటి కదలికల్ని ఎప్పటికప్పుడు గమనించే ట్రాకర్లకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం జరిగిందని తేలింది. అందుకే రెండు పులుల మరణానికి కారణాలకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ సీసీఎఫ్ శాంతారాం ఈ నెల 15వ తేదిన పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియాల్ కు నివేదిక ఇచ్చారు. ఈఆూ, ఈఖీూ లను సస్పెండ్ చేయాలని సూచించారు. దీంతో ఈ నలుగురిని సస్పెండ్ చేశారు. రెండు పెద్దపులుల మరణానికి అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యమే కారణమని శాంతారాం నివేదికతో స్పష్టమైంది. పులుల పర్యవేక్షణకు ఎం-స్ట్రైప్ డేటాను అధికారులు సరిగా పంపలేదు. పులులపై విషప్రయోగం ఒక్కరోజులో జరిగింది కాదు. అవి తిరిగే ప్రాంతాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఘటనలకు మూడు వారాల ముందు నేను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను ఈఆూ, ఈఖీూ విస్మరించారు. పెంచికల్ పేటలో పులులు తిరిగే ప్రాంతంలో గడిచిన రెండు, మూడు నెలల్లో కొత్తగా జరిగిన ఆటవీ ప్రాంత ఆక్రమణల్ని నిరోధించలేదు. అటవీ ప్రాంతంలో అక్రమంగా పెట్రోల్ బంక్ నిర్మించినా అడ్డుకోలేదు. నాటిన మొక్కల నిర్వహణకు సంబంధించి చేయని ఖర్చులకు లెక్కలు చూపారు. టైగర్ ట్రాకర్ల వేతనాల బిల్లులను చాలా అలస్యంగా పంపించారు.అటు అడవి, ఇటు వన్యప్రాణుల సంరక్షణలో ఈఆూ, ఈఖీూ లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రెండు పులులు మరణించాయని తన నివేదికలో శంతారామ్ స్పష్టం చేశారు.

# ఆ నియోజకవర్గాలపై ఫోకస్

**హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ ఇప్పటికే సన్నాహాలను ప్రారంభించింది. మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాలను రచిస్తోంది. 400లకు పైగా సీట్ల టార్గెట్ తో ముందుకువెళుతోంది. అయితే, దేశ వ్యాప్తంగా పార్టీ బలహీనంగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతలకు కాషాయ పార్టీ జెండా కప్పేందుకు, పెద్ద ఎత్తున చేరికలను మొదులుపెట్టేందుకు కమలనాథులు కసరత్తు మొదలు పెట్టారు. తెలంగాణలో కూడా ఆ పనిలో ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. రిజర్వుడు, వీక్ నియోజకవర్గాల్లో స్పెషల్ ఫోకస్ పెట్టిన కమలం పార్టీ అధిష్టానం.. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది.ఇప్పటికే.. 400 సీట్లకు పైగా పార్లమెంట్ సాధించాలని కిందిస్థాయి నేతలకు దిశానిర్దేశం చేసిన పార్టీ.. ఆ రకంగా ప్లాన్ చేస్తోంది. అయితే, పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఆయా పార్లమెంట్ స్థానాల పరిధిలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పార్లమెంట్ ప్రవాస యోజన కార్యక్రమాన్ని చేపట్టిన పార్టీ ఈ నియోజకవర్గాల బాధ్యతలను కేంద్ర మంత్రులకు అప్పగించింది. వారు తమకు కేటాయించిన నియోజక వర్గాల్లో రెగ్యులర్ గా పర్యటిస్తున్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఇప్పటివరకు గెలువని, బలహీనంగా ఉన్న 160 నియోజక వర్గాలను గుర్తించింది. ఇందులో తెలంగాణవి కూడా 14 నియోజకవర్గాలు ఉన్నాయి. బీజేపీ తెలంగాణలో కూడా రిజర్వుడ్, వీక్ గా ఉన్న



నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నియోజక వర్గాల్లో పార్టీ నుంచి బలమైన అభ్యర్థి లేకుంటే ఇతర పార్టీల్లో ఉన్న బలమైన వ్యక్తిని పార్టీలో కి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.జాతీయ స్థాయిలో ఈ నియోజకవర్గాల్లో జాయినింగ్స్ కోసం జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తవ్డే నేతృత్వంలో ఓ కమిటీని కూడా పార్టీ వేసిందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వరంగల్, పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ లాంటి నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం? ప్రస్తుత ఎంపీలను, మాజీ ఎంపీలను, ఆ నియోజకవర్గం మొత్తం మీద ప్రభావం చూపే వ్యక్తులపై కమలం పార్టీ కన్నేసిందనే ప్రచారం జరుగుతోంది. అయితే, తెలంగాణలో చేరికల కమిటీని ఆ పార్టీ రీవైజ్ చేసింది. ఇప్పటికే ఒకరిద్దరు సిట్టింగ్ ఎంపీలు బీజేపీ టచ్ లో ఉన్నట్టు సమాచారం.. ఇలా చేరికలతోపాటు.. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను కూడా ముందుగానే ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

# యాదాద్రిలో అవిశ్వాసాలు


**నల్గొండ :** భువనగిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం రోజుకో మలుపు తిరుగుతోంది. అవిశ్వాస తీర్మానం పెట్టాలని గత నెలలో కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేసిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ హనుమంతు జెండాగే ఈనెల 23వ తేదీన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు నోటీసులు అందజేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చైర్మన్ పదవి కాంగ్రెస్‌కు వెళుతుందేమోనని గ్రహించి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రాజీనామా పర్వానికి తెర లేపారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవి కాలం 9 నెలలు ఉండటంతో అవిశ్వాసం పై కోర్టును ఆశ్రయించారు. కోర్టు వాళ్ళ స్టే పిటిషన్‌ను కొట్టివేయడంతో అవిశ్వాసానికి ముందే రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నారు. బుధవారం చైర్మన్, వైస్ చైర్మన్‌లు వారి రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేయాల్సి ఉండగా వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు రాజీనామా చేయకపోవడంతో రాజీనామా పర్వం పై సందిగ్ధత నెలకొంది. అవిశ్వాస తీర్మానం కౌన్సిల్ మిటింగ్ లోపు రాజీనామా చేస్తారా....? కౌన్సిల్ మిటింగ్‌కు వెళ్తారా అనే అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు.అవిశ్వాస తీర్మానం నెగ్గితే పదవీ గండం ఉందని గమనించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయించాలని నిర్ణయించారు. రాజీనామాల తర్వాత కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి బుజ్జగించాలని యోచించినట్టు తెలుస్తుంది. రాజీనామాలు చేసిన, అవిశ్వాస తీర్మానం నెగ్గిన బీఆర్ఎస్ పార్టీకే చైర్మన్ పదవి దక్కించుకోవాలని శేఖర్ రెడ్డి కౌన్సిలర్లకు సూచించినట్లు సమాచారం. ఏది జరిగిన బీఆర్ఎస్ చైర్మన్



పదవి 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్ దక్కడానికి ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. చైర్మన్ పదవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేజిక్కించుకోవాలని చేస్తున్నప్పటికీ వైస్ చైర్మన్ మాత్రం బీజేపీ,, కాంగ్రెస్ దక్కించుకోవాలని ప్రయత్నా లు జరుగుతున్నాయి. భువనగిరి మున్సిపాలిటీలో మొత్తం 35 వార్డులకు గాను విశ్వాసానికి 31 మంది కౌన్సిలర్లు మద్దతు తెలుపుతున్నారు. అవిశ్వాస తీర్మానం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కీలకం కానున్నాయి. ఎలాగైనా వైస్ చైర్మన్ పదవి దక్కించుకోవాలని బీజేపీ పార్టీ నుంచి రత్నపురం బలరాం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. చైర్మన్ పదవి కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

# అక్రమార్కులపై కొరడా

**కరీంనగర్ :** భూ దందాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టే పనికి శ్రీకారం చుట్టారు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు. కరీంనగర్‌లో వేళ్లూనుకున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన 'సిట్' కార్య రంగంలోకి దిగింది. సిట్ చేపట్టిన ఫస్ట్ ఇన్వెస్టిగేషన్ కేసులో ఇద్దరి అరెస్ట్ జరగడంతో కరీంనగర్ అక్రమార్కుల్లో దడ మొదలైంది. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తోట రాములు, చీటీ రామారావులను వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిమ్మశెట్టి శ్యాం అనే మరో వ్యక్తిపైనా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కరీంనగర్ భగత్ నగర్‌లోని కొత్త రాజిరెడ్డి అనే వ్యక్తికి చెందిన భూమి విషయంలో చీటి రామారావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకుని తనను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. బాధితుని ఆరోపణలపై అప్పటి అధికారులు నిందితులపై చర్యలు తీసుకోవడంలో మీనామేషాలు లెక్కించారు. ఈ వ్యవహారంపై తనకు న్యాయం చేయాలంటూ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధితుడు రాజిరెడ్డి మీడియా ముందుకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని కలిసి బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించాడు. దీంతో ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్పొరేటర్ తోట రాములు, చీటి



రామారావు, నిమ్మశెట్టి శ్యాంలపై ఐపీసీ సెక్షన్ 447, 427 తీ/లి 34లలో కేసు నమోదు చేశారు. ఇందులో కార్పొరేటర్ తోట రాములు, చీటి రామారావులను బుధవారం అరెస్ట్ చేసినట్టు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తెలిపారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన భూ దందాల విషయంలో పోలీసులు ఫిర్యాదు రాగానే హడావుడిగా కేసులు నమోదు చేయడం లేదు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్రమార్కులు ఏ విధంగా బలయ్యారు అన్న వివరాలను సేకరిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్రాస్ చెక్ చేసుకుని సరైనవేనని నిర్ధారించుకున్న తరువాతే క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నారు. భూదందాలకు సంబంధించిన ఘటనల్లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల విషయంలో పోలీసు విభాగానికి చెందిన అధికారులు ఏం చేశారన్న కోణంలో కూడా సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఫిర్యాదు చేసిన ఎదో ఒక వంక చూపించి బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన వారి గురించి కూడా ఆరా తీస్తున్నట్టుగా తెలుస్తోంది. బాధితుల నుంచి వివరాలు తీసుకున్న తరువాత సదరు అధికారులు ఏలాంటి చర్యలకు పూనుకున్నారు. నిందితుల పక్షాన ఏ విధంగా నిలిచారు అన్న విషయాలను తెలుసుకుంటున్నట్టు సమాచారం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా శాఖాపరంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. అటు అక్రమాలకు పాల్పడిన వారిని, ఇటు వారికి కొమ్ము కాసిన అధికార యంత్రాంగాన్ని కూడా బాధ్యులను చేసినట్టయితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఉన్నతాధికారులు భావిస్తున్నట్టు సమాచారం.ఖ

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# ఎన్టీఆర్ కు ఘన నివాళులు

## - పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు





**వాస్తవ నేస్తం,వైరా:** నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా జరిపారు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మండలంలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ వైరా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వారన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కిలోకి రెండు రూపాయలు బియ్యం ఇవ్వటం అనేది తీసి చరిత్రలోనే మరువలేనిదని వారన్నారు తెలుగు జాతి ఉన్నంతవరకు స్వర్గీయ ఎన్టీ రామారావు ని తెలుగు ప్రజలు గుర్తుంచుకుంటారని వారన్నారు తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని గౌరవాన్ని నింపిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వారన్నారు ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకల్లో

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నింపిన మహానుభావుడని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని ఆ పథకాలనే నేటి ప్రభుత్వాలు సైతం అమలు చేస్తున్నారని అన్నారు స్వర్గీయ ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజలలో చిర స్థాయిగా నిలిచారని అన్నారు అనంతరం వర్ధంతి సందర్భంగా మహా అన్నదాన పార్టీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేశారు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకూరు చలపతిరావు కిలారు సురేందర్ నన్నేపల్లి ప్రదీప్ కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి తెలుగు మహిళ నాయకురాలు చావారాణి మందడపు మధుసూదన్ రావు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణ సీఐగా రాజారెడ్డి బాధ్యతలు




**వాస్తవ నేస్తం,భైంసా:** పట్టణ సీఐగా రాజారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీను బదిలీపై వెళ్లారు. దీంతో జగిత్యాల డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన రాజారెడ్డిని బదిలీపై భైంసా సీఐగా నియమించారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు సీఐ లను ఎస్సైలు, పోలీస్ సిబ్బంది సత్కరించారు.

## సర్పంచులను కొనసాగించాలని కలెక్టర్‌కు వినతి



**వాస్తవ నేస్తం,నిర్మల్:** సర్పంచులను కొనసాగించాలని ఎన్నికలు పెట్టిన క్రమంలో ప్రత్యేక అధికారులను నియమించకుండా తమకే ఇన్చార్జి ఇవ్వాలని సర్పంచులు డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా సర్పంచులు బుధవారం కలెక్టర్ కలిశారు. గత 18 నెలలుగా ఎస్ఎఫ్సీ నిధులు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు జమ చేయడం లేదని, వాటిని వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కారణంగా చెక్ పవర్ త్వరగా ఇవ్వక పోవడంతో రెండున్నర సంవత్సరాలు వృధా అయ్యిందని, అందుకు తమ పదవీ కాలాన్ని పెంచాలని, ప్రత్యేక అధికారులను నియమించే ఆలోచనను ప్రభుత్వం విరమించి ఎలక్షన్ వరకు తమనే ఇంచార్జ్ లుగా నియమించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే జమ అయ్యేలా చూడాలని సర్పంచుల జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్ కోరారు. దేశంలో పంచాయతీరాజ్ అవార్డులు రావడం సర్పంచుల కృషితోనే జరిగిందని, దీనిని ప్రభుతం గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ కుమార్, సర్పంచులు భూమేష్, రాజేందర్, దత్తు, ముత్యం రెడ్డి, బాపురెడ్డి, హనుమ గౌడ్, లక్ష్మి, పెద్ద ఎత్తున జిల్లా సర్పంచులు పాల్గొన్నారు.

## ఎరుకల కుర్రు సంఘం భవనానికి స్థలం కేటాయించాలి



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** ఎరుకల కుర్ర సంఘం భవనానికి స్థలం కేటాయించాలని మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మోతీరామ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎరుకల కుర్ర సంఘం అధ్యక్షులు కూతాడి సురేష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో ఎరుకల కులాలకు సంబంధించిన వారు నివసిస్తున్నారు. వారి యొక్క జీవనోపాధి బుట్టలు అల్లడం, పందులు మేపడం ఈమధ్య కాలంలో ప్లాస్టిక్ సంబంధించిన బుట్టలు వాడడం వలన జీవనోపాధి కోల్పోయామని అన్నారు. అలాగే గ్రామాలలో పందులు పెంచనీయకపోవడం వలన జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. మండలంలో ఎరుకల కుర్రు సంఘం సభ్యులు కలసి మాట్లాడుకోవడానికి ఎటువంటి భవనం లేకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వము తమపై దయ చూపించి సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల కుర్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక యువకుడు ఆత్మహత్య



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం పోట్టే పల్లి (బి) కి చెందిన బోరిగామ గణేష్(23) చిన్నప్పటి నుండి మతిస్థిమితం లేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తించేవాడు. గత ఆరు నెలల క్రితం హాస్పిటల్లో చూపించిన ఫలితం లేకపోయింది. గురువారం ఉదయం తన సొంత పొలంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ అందజేత




**వాస్తవ నేస్తం,వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరా కు చెందిన కుసుమ సాయికృష్ణ కు వున్నత చదువు నిమిత్తం ఆరవ వార్డ్ కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజ్యం ప్రభాకరరావు ఆర్థిక సహాయం తో లాప్టాప్ అందించారు ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఎంతో మంది విద్యార్థులకు లాప్టాప్ లే కాకుండా చదువు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్ ,డాక్టర్ రవిచంద్ర వుయ్యూరు రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా దినోత్సవాల అవగాహన సదస్సు

**వాస్తవ నేస్తం,వైరా:** నియోజకవర్గ కేంద్రంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పైన ప్రమాదంగా ఉండాలన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు వాహనదారులు అతివేగాన్ని నిరోధించి జాగ్రత్తలు పాటించాలని కోరారు ప్రతి వాహనదారుడు లైసెన్సు కలిగి ఉండాలని హెల్మెట్లను సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలను నడిపేటప్పుడు మద్యాన్ని సేవించ రాదని కోరారు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 100 డయల్ కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటనే అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత




వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ ఎస్ కే బాబ్జాని సెక్రటరీ ముళ్లపాటి రంగారావు, ట్రెజరర్ షేక్ యాకూబ్ ముళ్లపాటి వెంకటేశ్వర్లు శీలం వెంకటరామిరెడ్డి రేచర్ల రామారావు, పాషా, రేచర్ల విశ్వనాధం, భీముడు, వాహనదారులు ఓనర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ నేస్తంఆదిలాబాద్:** ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు, పీఎం-జన్ మన్ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తుల డేటా నమోదు ప్రక్రియ పూర్తయినందున క్షేత్ర పరిశీలనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు పాటిస్తూ, పారదర్శకంగా దరఖాస్తుల క్షేత్ర పరిశీలిన చేపట్టవలసి ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు లేని వారికి తప్పనిసరిగా నమోదు చేయించాలని అన్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు పడకగదులు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం, ఇతరత్రా దరఖాస్తులపై అర్జీదారులకు వ్రాతపూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. అర్హులైన ఓటర్లను నమోదు చేయించాలని, ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ నమోదు, మరణించిన, చిరునామా మార్పులు, చేర్పులు వంటివి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 15 ప్రారంభించిన పీఎం - జన్ మన్ పథకం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాలు, గ్రామాల వారిగా పివిటిజి కుటుంబాలను గుర్తించి పథకంపై వివరించి ఆధార్, ఓటరు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖపై కలెక్టర్ సమీక్షిస్తూ, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించాలని సూచించారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సామ్-మామ్ పై నిరంతరం పర్యవేక్షించాలని సీడీపీఓ లను ఆదేశించారు. ఈ సమావేశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ కిషన్, జడ్పీ సీఈఓ గణపతి, డిపిఓ శ్రీనివాస్, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, మున్సిపల్ కమీషనర్ శైలజ, డిడి దిలీప్ కుమార్, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com